

కీసర మండలం తిమ్మాయిపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



ఘట్‌కేసర్ మండలం ఘనపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి

# కరెంట్ → కాంగ్రెస్ కావాలా..?

- రైతులను ముంచేందుకు కాంగ్రెస్ సిద్ధం
- ఆ పార్టీని ఓటుతో బొందపెట్టాలి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారమే..
- అన్ని వర్గాలకు అండగా ఉంది కేసీఆరే..
- పలు గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం
- బోనాలతో స్వాగతం పలికిన మహిళలు



కొర్రెములలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, పాల్గొన్న ప్రజలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 27: రైతులను నట్టేట ముంచేందుకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని మంత్రి చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధి మాదారం, ఘనపూర్, వెంకటాపూర్, కొర్రెముల గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం సభల్లో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతుబీమాను ఇస్తుంటే, రైతు వ్యతిరేకి అయిన రేవంత్‌రెడ్డి 3గంటల విద్యుత్ చాలు, కౌలు రైతులకు మాత్రమే రైతుబంధు ఇస్తామని రైతులను దగా చేసేందుకు కాంగ్రెస్ కాచుకొని చూస్తుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డి రాష్ట్రం అంధకారంలోకి నెట్టడం ఖాయమన్నారు. రైతు వ్యతిరేకి అయిన కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి పేదలకు అండగా ఉంటున్న బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డికి ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ యాదగిరి, వెంకటాపూర్ సర్పంచ్ గీత శ్రీనివాస్, కొర్రెముల సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, కాచవానిసింగారం సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు భిక్షపతి గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, నాయకులు దుర్గరాజు గౌడ్. మహేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## టౌన్‌షిప్ సమస్యలను పరిష్కరిస్తా..

ఘట్‌కేసర్: కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను,మేడ్చల్‌లో నన్ను బలపర్చాలని మంత్రి మల్లారెడ్డి కోరారు. సోమవారం పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లోని సీనియర్ సిటిజన్స్‌తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సంస్కృతి టౌన్‌షిప్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం,మున్సిపాలిటీ ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లోని అనేక సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు కల్పించామని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే టౌన్‌షిప్‌ను మరింత అభివృద్ధి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.అనంతరం టౌన్‌షిప్ సీనియర్ సిటిజన్లు టౌన్‌షిప్‌లో షాపింగ్ కాంప్లెక్స్,కమ్యూనిటీ హాల్, క్లబ్‌హౌజ్ వంటి సౌకర్యాలు కల్పించాలని మంత్రిని కోరారు.కార్యక్రమంలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్,టౌన్‌షిప్ కౌన్సిలర్ బి.హరిప్రసాద్ రావు,మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు డి.శంకర్,కౌన్సిలర్లు బాల్‌రెడ్డి, సాయిరెడ్డి,బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు, టౌన్‌షిప్ వాసులు,మహిళలు పాల్గొన్నారు.



పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో మంత్రికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



నర్సంపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి



మేడ్చల్‌లో ఓటింగ్ చార్టుతో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు



పీర్జాదిగూడ బీజేపీ నాయకులకు పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ ప్రీతిరెడ్డి

పీర్జాదిగూడ: తెలంగాణ ప్రభుత్వ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసే వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, నాయకురాలు డాక్టర్ ప్రీతిరెడ్డి అన్నారు.కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బాకారం రాజశేఖర్, కోశాధికారిపార్టీ ఉప్పు నారాయణ,పార్టీకి చెందిన కార్యకర్తలు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మేయర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్‌ఎస్ గెలుపునకు శ్రేణుల విస్తృత ప్రచారం



నాగారం శిల్పా నగర్‌లో డమ్మీ ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు



నాగారం 5వ వార్డులో ప్రచారంలో భాగంగా కరపత్రాలను అందజేసున్న కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్, మహిళలు



బోడుప్పల్ 4వ డివిజన్ ఇన్‌చార్జి రమేశ్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి



పీర్జాదిగూడ ఓటర్లకు మ్యానిఫెస్టోను అందజేస్తున్న కార్పొరేటర్ మంజుల రవీందర్ నాయకులు



మేడ్చల్‌లో ఓటింగ్ చార్టుతో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మేడ్చల్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు